# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in

సంపుటి - 01 | సంచిక - 299 | హైదరాబాద్ | బుధవారం | 22- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


## ప్రతిష్టాత్మకంగా క్లీన్ అండ్ గ్రీన్

# ఎనర్జీ పాలసీ

- పక్కాగా తెలంగాణ భూ భారతి అమలు
- అధికారులతో సమీక్షలో సిఎస్ శాంతికుమారి



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టంలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని సిఎస్ శాంతికుమారి అన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు కార్యాచరణ చేయాలన్నారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి మిగతా 2లో...

## ప్రజావాణికి మొత్తం 5736 దరఖాస్తులు రాక


2 లో

# దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

- కామారెడ్డిలో పామాయిల్ యూనిట్ ఏర్పాటు
- తెలంగాణ ప్రభుత్వంతో యూనిలీవర్ ఒప్పందం

**హైదరాబాద్,ప్రజాక్షేత్రం:**

కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలీవర్ ముందుకు వచ్చింది. ఇక్కడ పామాయిల్ పెంపకం కారణంగా యూనిట్ పెట్టాలని దావోస్‌లో జరిగిన సమావేశంలో సిఎంరేవంత్ చేసిన సూచనలను అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నది. దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వేట ప్రారంభమైంది. ఈ మేరకు ప్రభుత్వం తొలి ఒప్పందం కుదుర్చుకుంది. దావోస్‌లో యూనిలీవర్ సీఈఓ హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ,అధికారుల బృందం మంగళవారం




సమావేశమయ్యారు. యూనిలీవర్ వంటి గ్లోబల్ దిగ్గజ సంస్థ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం, వ్యాపార అవకాశాలపై సీఎం రేవంత్ బృందం చర్చించారు. ఈ మేరకు దావోస్ పర్యటనలో తొలి ఒప్పందం చేసుకున్నారు. యూనిలివర్ కంపెనీ గ్లోబల్ సీఈవోతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు విజయవంతమయ్యాయని తెలంగాణ ప్రతినిధుల బృందం తెలిపారు. వినియోగ వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్‌లలో ఒకటైన యూనిలీవర్ మిగతా 2లో...

## గంటల్లోనే నలుగురు సీనియర్ అధికారులపై వేటు

- మరో వెయ్యి మంది ఉద్యోగాలు తొలగిస్తామంటూ హెచ్చరిక
- అధ్యక్షుడు ట్రంప్ మరో కీలక నిర్ణయం



**అమెరికా ప్రజాక్షేత్రం:**

అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన కొన్ని గంటల్లోనే ప్రభుత్వంలోని నలుగురు సీనియర్ అధికారులపై వేటు వేశారు. మరో వెయ్యి మందిని ఉద్యోగాల నుంచి తీసివేస్తామంటూ ఆయన హెచ్చరించారు. అధ్యక్ష కార్యాలయం ప్రస్తుతం అధికారుల వడపోత పనులు చూస్తోందని ట్రూత్ సామాజిక మాధ్యమం ద్వారా ట్రంప్ వెల్లడించారు. 'అమెరికాను మళ్లీ గొప్పగా మార్చాలి. మా విధానానికి అనుగుణంగా లేని వారంతా

మిగతా 2లో...



**ఉత్తరప్రదేశ్,ప్రజాక్షేత్రం:**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి అంచనాలకు మించి తరలివస్తున్నారు. ఈ మహాకుంభమేళాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా పాల్గొననున్నట్లు తెలిసింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 5వ తేదీన ప్రధాని ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సైతం మహాకుంభ్‌ను సందర్శించే అవకాశం ఉందని తెలిసింది. ఫిబ్రవరి 10వ తేదీన రాష్ట్రపతి ముర్ము మహాకుంభమేళాకు వెళ్లనున్నట్లు సమాచారం. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఈనెల 27న మహాకుంభమేళాకు హాజరుకానున్నట్లు తెలిసింది. త్రివేణీ సంగమంలో మిగతా 2లో..

## వచ్చేనెలలో 5వ తేదీన కుంభమేళాకు ప్రధాని మోదీ

## కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు..

# వంచన రాజ్యం

- రైతుల శాపనార్థాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుంది
- ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్,జనవరి21ప్రజాక్షేత్రం:**

ఇది రైతు రాజ్యం కాదని, రైతు వంచన రాజ్యమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఒకే రోజు నలుగురు రైతులను పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిదని మండిపడ్డారు. ముమ్మాటికీ రైతులను ఆదుకునే మిగతా 2లో...

## మహాకుంభమేళాలో భారీగా పాల్గొంటున్న భక్తులు

- లక్షలాదిగా తరలివచ్చి పుణ్యస్నానాలు
- 50 లక్షల మందికి అన్నదానం చేయనున్న ఆదానీ



**ప్రయాగ్‌రాజ్,జనవరి21ప్రజాక్షేత్రం:**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ జిల్లాలో మహా కుంభమేళా మరింత వైభవంగా జరుగుతోంది. ఇది ప్రపంచంలోనే అత్యంత మిగతా 2లో...

## కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

- 16కు చేరిన నక్సల్స్ మృతుల సంఖ్య


2 లో

**ఛత్తీస్‌ఘడ్,జనవరి21ప్రజాక్షేత్రం:**

ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకున్న విషయం తెలిసిందే. కులారీ ఘాట్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య మంగళవారం మిగతా 2లో...

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
బుధవారం 22 జనవరి 2025

# కొత్త రేషన్ కార్డు లిస్టులో మీ పేరు లేదా..
# అయితే ఇలా చేయండి

**హైదరాబాద్, జనవరి 21(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో చాలా సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు వారి ఎదురు చూపులు ఫలించేలా కొత్త రేషన్‌కార్డులను జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అందాలంటే ఈ రేషన్ కార్డులు ఎంతో కీలకం. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులకు ఎంపికైన వారి జాబితా విడుదలకానుంది. ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలైంది కూడా. అయితే పలు చోట్ల కొత్త రేషన్ కార్డుల జాబితా లీకులు అవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జాబితాల్లో తమ పేర్లు లేవని టెన్షన్ పడుతున్నారు. అయితే జాబితాలో పేర్లు లేకపోయినా ఎలాంటి ఆందోళన అవసరం లేదని.. మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని ఇప్పటికే మంత్రులు సూచిస్తున్నారు. ఈ ప్రక్రియ నిరంతం కొనసాగుతుందని తెలిపారు. అలాగే గ్రామాల్లో జరిగే గ్రామ సభలో కొత్త రేషన్ కార్డులకు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. నేటి నుంచి (జనవరి 21) నుంచి జనవరి 24 వరకు కొత్త రేషన్ కార్డుల కోసం గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇప్పటికే అనేక మంది తమ కుటుంబసభ్యులను రేషన్ కార్డుల్లో జత చేసేందుకు దరఖాస్తున్న చేసుకున్న విషయం తెలిసిందే. మొత్తం 12,07,558 దరఖాస్తుల్లో...18,00,515 మందిని అర్హులుగా గుర్తించి రేషన్ కార్డుల్లో జోడిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

**గ్రామ సభల్లో దరఖాస్తులు...**

అలాగే నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీ కోసం గ్రామ, బస్తీ సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఈరోజు నుంచి 24 వరకు గ్రామ సభలను నిర్వహించనున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం రాష్ట్రవ్యాప్తంగా 11,65,052 మందికి సంబంధించిన 6,68,309 కార్డుల సమాచారాన్ని సిద్ధం చేసినట్లు సీఎస్ శాంతి కుమారి తెలిపారు. ఈరోజు నుంచి జరిగే గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకోవాలని సీఎస్ చెప్పారు. అలాగే మరో 1.36 కోట్ల మందికి సంబంధించిన 41.25 లక్షల కార్డుల సమాచారాన్ని అవసరాన్ని బట్టి వెల్లడిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, అడ్రస్, ఫోన్ నంబర్, కులానికి సంబంధించిన వివరాలు నమోదు చేయాలని సూచించారు.



**జాబితాలో పేరు లేని వారు...**

కొత్త రేషన్ కార్డు జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలి. వారు సమర్పించిన వివరాల ఆధారంగా అధికారులు వాటిని పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను అందజేస్తారు. నగరాలు, పట్టణాల్లో కూడా గ్రామ సభలు ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు సామాజిక కులగణలో అనేక మంది తమ రేషన్ కార్డులు లేదని చెప్పడంతో ఎన్యూమరేటర్లు వాటిని నమోదు చేసుకుని పై అధికారులకు పంపించారు. కులగణన సందర్భంగా రేషన్ కార్డుల సమస్యలు బయటపడ్డాయి. అర్హులైన వారి వివరాలు కూడా జాబితాలో లేకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కంప్యూటరీకరణ సమయంలో పేర్లు గల్లంతైనట్లు తెలుస్తోంది. అయితే ఈనెల 26 వరకు రేషన్ కార్డుల విషయంలో స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. ఏ ప్రాతిపదికన జాబితాను సిద్ధం చేస్తున్నామనే విషయాన్ని కూడా ప్రజలకు చెబుతామని అధికారులు తెలిపారు.

## వచ్చేనెలలో 5వ తేదీన కుంభమేళాకు ప్రధాని మోదీ

మెదటిపేజీ తరువాయి

పవిత్ర స్నానాలు ఆచరించి గంగాపూజ నిర్వహించనున్నారు. అనంతరం అక్కడి అధికారులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. ఇక ఫిబ్రవరి 1వ తేదీన ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సైతం ప్రయాగ్‌రాజ్ వెళ్లనున్నారు. ప్రముఖుల పర్యటన నేపథ్యంలో అధికారులు నగరంలో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నారు. కీలక కూడళ్లు, కార్యక్రమాల వేదికలపై నిఘా పెంచారు.

## మహాకుంభమేళాలో భారీగా పాల్గొంటున్న భక్తులు

మెదటిపేజీ తరువాయి

పవిత్రమైన, ప్రాముఖ్యమైన ఆధ్యాత్మిక సంఘటన లలో ఒకటిగా పరిగణించ బడు తుంది. ఈ మహాకుంభమేళాకు భారత్‌తోపాటు విదేశాల నుంచి కూడా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. దీంతో కుంభమేళా ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయాలకు, ఆధ్యాత్మికతకు గౌరవాన్ని పెంచుతుంది. ఈసారి ఈ మహా సంగమంలో దేశంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ కూడా పాల్గొంటున్నారు. ఈ క్రమం లో పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ మహాకుంభ మేళా వేడుకలకు ఓ ప్రత్యేకత తీసుకురాబోతున్నారు. ఆయన త్రివేణి సంగమంలో పూజలు నిర్వహించిన అనంతరం, 50 లక్షల మందికి ప్రసాదం పంపిణీ చేయబోతున్నారు. ఈ ప్రసాదాన్ని ఆయన స్వయంగా తన చేతులతో పంపిణీ చేయనున్నారు. అదానీ గ్రూప్, ఇస్కాన్, గీతా ప్రెస్‌ల సహకారంతో, మహాకుంభ మేళాలో లక్షలాది మందికి ఉచిత ప్రసాదం, ఆహార సదుపాయాలను అందించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ అదానీ ఈ రోజు ప్రయాగ్‌రాజ్ చేరుకోనున్నారు. అక్కడ ఆయన ఇస్కాన్ పండల్‌లో కొనసాగుతున్న భండారాలో సేవ చేస్తారు. దీంతోపాటు అదానీ గ్రూప్ పాఠశాలలు, ఆస్పత్రులు, అనేక సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు ఆయన మహాకుంభ మేళాలో 50 లక్షల మందికి ప్రసాదం పంపిణీ చేసి, సామాజిక బాధ్యతను మరింత ప్రగాఢంగా అనుభూతి చెందనున్నారు. ఈ వేడుకలు సమాజంలో ఆధ్యాత్మికత, విశ్వాసాన్ని పెంచేలా ఉంటాయని చెప్పవచ్చు. మహాకుంభ మేళాలో భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న క్రమంలో.. అనేక మతాల, సాంప్రదాయాల సమ్మిళితంగా మనసులను సాకారం చేసేందుకు ఇది ఎంతో మంచి అవకాశం. అదానీ ప్రస్తుత కార్యాచరణతో భక్తులకు తన సేవలను అందించడంలో భాగంగా, ఇస్కాన్, గీతా ప్రెస్ వంటి సంస్థలతో కలిసి అనేక దాతృత్వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ మహా కుంభమేళా వేడుకల్లో పలు ప్రముఖ వ్యక్తులు కూడా పాల్గొంటున్నారు. ఇటీవలే ఇన్ఫోసిస్ గ్రూప్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి, ఆయన భార్య, రాజ్యసభ ఎంపీ సుధా మూర్తి కూడా ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారు. సుధా మూర్తి ప్రస్తుతం పరేడ్ గ్రౌండ్‌లో పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన మహారాజా టెంట్‌లో బస చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ మహా కుంభమేళాలో 8 కోట్ల 30 లక్షల మందికి పైగా భక్తులు పుణ్యస్నానం చేశారు. ఉత్తరప్రదేశ్ పోలీసులు ఈ కార్యక్రమం భద్రత కోసం స్థానిక పోలీసులు, పారామిలిటరీ దళాలతో సహా 10,000 మందికి పైగా సిబ్బందిని మోహరించారు. తదుపరి కీలకమైన 'స్నాన్' తేదీలు: జనవరి 29 (మౌని అమావాస్య - రెండవ షాహి స్నానం), ఫిబ్రవరి 3 (బసంత్ పంచమి - మూడో షాహి స్నానం), ఫిబ్రవరి 12 (మాఘి పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహా శివరాత్రి).


## కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

మెదటిపేజీ తరువాయి

ఉదయం కూడా ఎదురుకాల్పులు జరిగాయి. రెండు రోజులుగా కొనసాగుతున్న ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 16 మంది మావోలు హతమయ్యారు సోమవారం జరిగిన ఆపరేషన్‌లో.. ఇద్దరు మహిళా నక్సలైట్లు మృతిచెందగా, ఓ కోబ్రా జవాన్ గాయపడినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే సోమవారం రాత్రి, మంగళవారం తెల్లవారుజామున .. మెయిన్‌పుర్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 14 మంది మృతిచెందారు. దీంతో నక్సల్స్ మృతుల సంఖ్య 16కు చేరినట్లు పోలీసులు వెల్లడించారు. మృతుల్లో మావోయిస్టు సెంట్రల్ కమిటీ నేత జయరాం అలియాస్ చలపతి కూడా ఉన్నారు. అతడిపై కోటి రూపాయల నజరానా ఉన్నట్లు గరియాబంద్ ఎస్పీ నిఖిల్ రకీచా తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయిన నక్సల్స్ మృతదేహాలను గుర్తిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర సరిహద్దుల్లో ఇంకా ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా జనవరి 19వ తేదీన కులరీఘాట్ రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ మొదలైందన్నారు. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్ ప్రదేశం నుంచి భారీ స్థాయిలో ఫైర్‌ఆర్మ్స్, అమ్యూనిషన్, ఐఈడీలు, సెల్ఫ్ లోడింగ్ రైఫిళ్లు రికవరీ చేసినట్లు చెప్పారు. ఇక ఇప్పటి వరకు ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో 40 మంది నక్స్ల్ మృతిచెందారు. గత ఏడాది భద్రతా దళాలు వేర్వేరు ఘటనల్లో 219 మంది నక్సల్స్‌ను హతమార్చాయి.

## సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయి

### - చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య



**శంకర్ పల్లి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి 9వ వార్డులో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాల పై నిర్వహించిన ప్రజాపాలన సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కమిషనర్ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి చైతన్య, కౌన్సిలర్ చంద్రమౌళి ఉన్నారు.

## దావోస్‌లో తెలంగాణ పెట్టుబడుల వేట

మెదటిపేజీ తరువాయి

తెలంగాణలో పెట్టుబడులకు సంసిద్ధత వ్యక్తం చేసిందని చెప్పారు. తెలంగాణలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రపంచ దిగ్గజ సంస్థ యూనిలీవర్ ఒప్పందం కుదుర్చుకుందని అన్నారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు అంగీకరించిందని చెప్పారు. తెలంగాణలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు కూడా సంసిద్ధత వ్యక్తం చేసిందని సీఎం రేవంత్ బృందం పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనవరి 16 నుంచి 19 వరకు సింగపూర్, 20 నుంచి 22 వరకు దావోస్‌లో పర్యటించనున్నారు. ఆయన వెంట మంత్రి శ్రీధర్‌బాబు ఉంటారు. సింగపూర్‌లో స్కిల్ యూనివర్సిటీతో ఒప్పందాలు చేసుకుంటారు. దాంతోపాటు.. పలు సంస్థలతో పెట్టుబడుల పై సంప్రదింపులు జరుపుతారు. దావోస్‌లో జరగనున్న డబ్ల్యూఈఎఫ్ సందర్భంగా ప్రవాస భారతీయులతో భేటీకానున్నారు. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలను రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.

## ప్రజావాణికి మొత్తం 5736 దరఖాస్తులు రాక

**హైదరాబాద్,జనవరి 21ప్రజాక్షేత్రం:**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 5736 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 132, విద్యుత్ శాఖ కు సంబంధించి 131, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 43, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 5332 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## గంటల్లోనే నలుగురు సీనియర్ అధికారులపై వేటు

మెదటిపేజీ తరువాయి

విధుల్లో కొనసాగలేరు. అలాంటివారిని గుర్తించే ప్రక్రియలో మా అధ్యక్ష కార్యాలయం ఉంది. మునుపటి అధ్యక్షుడి హయాంలో నియమితులైన వారిలో అలాంటి వెయ్యి మందిని తొలగిస్తాం' అని నూతన అధ్యక్షుడు పేర్కొన్నారు. ప్రెసిడెంట్స్ కౌన్సిల్ ఆన్ స్పోర్ట్స్, ఫిట్‌నెస్ అండ్ న్యూట్రీషన్, నేషనల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అడ్వైజరీ కౌన్సిల్, ప్రెసిడెంట్స్ ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్‌కు సంబంధించి నలుగురు సీనియర్ అధికారులను ట్రంప్ తొలగించారు. వీరితో పాటు మరో వెయ్యి మందిని తొలగిస్తామంటూ హెచ్చరించారు. అంతకుముందు.. యూఎస్ క్యాపిటల్‌పై దాడి చేసిన తన మద్ద తుదారులకు ఉపశమనం కల్పించారు. వలస వచ్చినవారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా పౌరసత్వాన్ని అందించే చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. వీటికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు కూడా జారీ చేశారు. పలు కేసుల సుడి గుండాల్లో చిక్కుకొని దోషిగా తేలినా.. పట్టిన పట్టు వదలకుండా రెండోసారి అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టారు డొనాల్డ్ ట్రంప్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ట్రంప్ మాట్లాడుతూ.. ఈ విజయంలో తన కుమారుడు బారన్ ట్రంప్ పాత్ర కీలకమంటూ కొనియాడారు. 'నా కుమారుడు బారన్ ట్రంప్ చాలా పొడగరి. యువత ఎలా ఓటింగ్ చేస్తారో అతడికి బాగా తెలుసు. బారన్ సూచనలతో కొన్ని కార్యక్రమాలు నిర్వహించాం. యువత ఓట్లతో 36 పాయింట్లు గెలిచాం' అంటూ ప్రశంసలు కురిపించారు.

## ప్రతిష్టాత్మకంగా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ

మెదటిపేజీ తరువాయి

చట్టం, 2025 పై మంగళవారం సచివాలయంలో వర్క్ షాప్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ వర్క్ షాప్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా నిర్వహిస్తున్న తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, తెలంగాణ భూ భారతి చట్టం, 2025 వివరించేందుకే ఈ వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ భూ భారతి చట్టం, 2025పై రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నవీన్ మిట్టల్ మాట్లాడుతూ రెవెన్యూ పరిపాలనను క్రమబద్ధీ కరించడంతో పాటు జవాబుదారీతనం పెంచడమే లక్ష్యంగా సమగ్ర భూసంస్కరణలు తీసుకురావడమే ప్రభుత్వ విజన్ అని అన్నారు. ఈ చట్టం సమర్థవంత మైన వ్యవసాయ భూ పరిపాలన విధానాన్ని ప్రోత్సహిస్తుందని ఆయన పేర్కొన్నా రు. మొత్తం 19 రాష్ట్రాల్లో అనుసరిస్తున్న రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి, నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తిని అనుసరించి 2024 జూలై 1న ముసాయిదా చట్టాన్ని ప్రజలకు అందు బాటు లో ఉంచామన్నా రు. ప్రజల నుండి వచ్చిన పలు సూచనలను స్వీకరించిన తరువాతే ఈ చట్టంను రూపొందించామని ఆయన తెలియజేశారు. శాసనసభ ఆమోదం పొందిన ఈ చట్టాన్ని గౌరవనీయులైన గవర్నర్ కూడా ఆమోదించడంతో ఈ నెల 4న గెజిట్ నోటిఫికేషన్ వెలువడిందన్నారు. యూజర్ ఫ్రెండ్లీ పోర్టల్‌ను తయారు చేయడంతో పాటు అవసరమైన నియమ, నిబంధనలను రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూ, తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ -2025 ద్వారా రాష్ట్రాన్ని పునరుత్పాదక ఇంధన రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్దేశించిన ముఖ్యాంశాలను వివరించారు. సోలార్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్ట్ లు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రోత్సాహకాలను అందించడం ద్వారా, రాష్ట్ర వినియోగదారులకు స్వచ్ఛమైన, విశ్వసనీయమైన, సరసమైన విద్యుత్‌ను అందించడానికి కృషి చేస్తూ, రాష్ట్రానికి ఇంధన భద్రతను నిర్ధారించడం ఈ విధానం లక్ష్యం అన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, రవిగుప్తా, వికాస్‌రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు దానకిషోర్, రిజ్వీ, క్రిస్టినా జోంగ్తు, కార్యదర్శులు లోకేష్ కుమార్, యోగితా రాణా, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ హరీశ్, ఇతర అధికారులు వర్క్ షాప్‌కు హాజరయ్యారు.

## కాంగ్రెస్‌ది రైతు రాజ్యం కాదు.. వంచన రాజ్యం

మెదటిపేజీ తరువాయి

సంక్షేమ ప్రభుత్వ ం కాదని, తోడేళ్లలా ప్రాణంతీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్. ఆత్మ హత్య లు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలే అని అన్నారు. రుణమాఫీ చేయనందుకే ఈ ఆత్మ హత్యలని అన్నారు. రైతుబంధు వేయకుండా చేసి న ఖూనీలు. ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయని చెప్పారు. వారి కన్నీళ్లే కపట సర్కార్‌ను కూల్చి వేస్తాయని ఎక్స్ వేదికగా కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఆందోళనకర స్థాయికి చేరిన రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభ పరిస్థితులపై బీఆర్ఎస్ పార్టీ 9 మందితో కూడిన అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో నెలకొన్న దుర్భరమైన పరిస్థితులపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖ మంత్రికి, వ్యవసాయ కమిషన్‌కు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివేదికను అందజేస్తుందని కేటీఆర్ తెలిపారు. రెండు వారాలపాటు విస్తృతంగా పర్యటించి రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న ప్రధానమైన కారణాలతోపాటు రాష్ట్రంలో ఏడాది నుంచి వ్యవసాయ సంక్షోభానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించి నివేదిక తయారు చేస్తుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సన్న, చిన్నకారు, కౌలు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటుందని వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో ఆత్మహత్యలు విపరీతంగా పెరిగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికే 400 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్య చేసుకున్న ఆందోళనకర పరిస్థితి రాష్ట్రంలో నెలకొన్నదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన రైతు రుణమాఫీ కనీసం 30 శాతాన్ని దాటకపోవడం, రైతన్నలకు కొన్ని సంవత్సరాలుగా అందుతున్న రైతుబంధును ఆపి, ఇస్తామన్న రూ.15 వేల రైతు భరోసాను కూడా ఎత్తగొట్టడం వంటి ప్రధానమైన ఆర్థిక సమస్యలు రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్తు సరఫరా, సకాలంలో సాగునీటి వసతి కల్పించే విషయంలో సరారు పూర్తిగా చేతులెత్తేయడంతోనే రైతులు తీవ్ర సంక్షోభంలో కురుకుపోతున్నాని ఆవేదన చెందారు.

కాంగ్రెస్ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్లే రాష్ట్ర వ్యవసాయ రంగం పూర్తిగా చిన్నాభిన్నమైందని విమర్శించారు. రైతులు, వ్యవసాయ రంగా న్ని పట్టించుకోకుండా దికులు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దిశా నిర్దేశం చేసేలా ప్రధాన ప్రతిపక్షంగా తమ వంతు పాత్ర పోషిం చాలనే సదుద్దేశంతోనే ఈ అధ్యయన కమిటీని ఏర్పాటు చేసిన ట్టు కేటీఆర్ తెలిపారు. పదేండ్ల పాటు రైతును రాజును చేసే లక్ష్యంతో పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. విస్తృత పర్యటనలు, అధ్యయనం తర్వాత పార్టీ తరఫు న రూపొందించే ఈ నివేదిక ప్రభుత్వానికి అందజేసి రానున్న బడ్జెట్ సమావేశాల్లో రైతుల సమస్యలపై వారికి ఇచ్చిన హామీల అమలుపై, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని పేర్కొన్నారు.


## ప్రజా పాలన సంక్షేమ పథకాలపై గ్రామసభ

**నారాయణపురం,జనవరి 21(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపురం మండల పరిధిలోని అల్లందేవి చెరువు గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జై శ్రీ ,పంచాయతీ సెక్రెటరీ బ్రహ్మచారి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాత్కశేఖర్ యాదవ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు సుర్వి చంద్రయ్య , సుర్వి నర్సింంహా,బాత్క ధనమ్మ,జెనిగల పారిజాత, గోధుమ గడ్డ శేఖర్ రెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ కార్యవర్గం ఎన్నిక



**భీంగల్,జనవరి 21(ప్రజాక్షేత్రం):**

భీంగల్ పట్టణంలోని అంగడి బజార్‌లో గల సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ లో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.చాలా రసవత్తరంగా సాగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా నీలం రవి, ఉపాధ్యక్షుడిగా బర్ల గంగా మోహన్,కోశాధికారిగా కాపు కుమ్మరి హరీష్ లు గెలుపొందారు. సెక్రటరీ (రైటర్)గా పర్స నవీన్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గం భీంగల్ పట్టణ అభివృద్ధిలో తాము భాగస్వాముల మైనందుకు ధన్యవాదాలు తెలుపుతూ తాము పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.నూతన కార్యవర్గానికి సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి,పూలమాలలు వేసి,స్వీట్స్ తినిపించి, బాణాసంచా పేలుస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్సీ కోదండరాంను కలిసిన జేఏసీ నాయకులు



**వలిగొండ,జనవరి 21 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఉద్యమ నాయకులు ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం ను మంగళవారం రోజున తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్,యాదగిరి ప్రధాన కార్యదర్శి ప్రఫుల్ రాంరెడ్డి ఆధ్వర్యంలో కలిసి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయుటకు ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కోరారు.ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల సానుకూలంగా ఉందని, ఉద్యమకారులకు న్యాయం జరుగుటకు తన వంతు కృషి చేస్తానని,ప్రభుత్వం దృష్టికి తప్పకుండా తీసుకెళ్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి చంద్రప్రసాద్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ముత్యాలమ్మపాలెం సముద్ర తీరం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి: సి.ఎం.రమేష్

**అనకాపల్లి,జనవరి 21(ప్రజాక్షేత్రం):**



గత డిసెంబర్ నెలలో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో "ముత్యాలమ్మపాలెం సముద్ర తీరాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దాలని" అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ లోక్ సభ 377 నిబంధన కింద చర్చించిన అంశాన్ని సంబంధిత శాఖకు పరిశీలన నిమిత్తం పంపించడం జరిగిందని తెలియజేస్తూ కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అనకాపల్లి ఎంపీ కి లేఖ వ్రాశారు.కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ వివిధ ప్రాంతాలలో పర్యాటకాభివృద్ధిని "స్వదేశ్ దర్శన్" (ప్రసాద్) కింద చేపట్టే ప్రయత్నాలలో భాగంగా ముత్యాలమ్మపాలెం సముద్ర తీరాన్ని అభివృద్ధి చేసే పనిని చేపడుతుందని షెకావత్ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అనేక పర్యాటక ప్రాజెక్టులను మంజూరు చేసిందని వాటికి సంబంధించిన వివరణాత్మక నివేదికలు, నిధుల వినియోగ వివరాలు అందజేయ వలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టూరిజం శాఖ కార్యదర్శిని కోరడం జరిగిందని ఈ లేఖ ద్వారా ఎంపీకి తెలియజేశారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని తెలిపిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ఎంపీ డాక్టర్ సి.ఎం. రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**కొత్తపల్లి,జనవరి 21 (ప్రజాక్షేత్రం):**

నారాయణపేట జిల్లా,కొత్తపల్లి మండలంలోని దుప్పటి గట్టు గ్రామానికి చెందిన తిరుమలయ్య లకు రూ.50 వేల విలువగల సీఎం సహాయ నిధి కింద సీఎం ఆర్ ఎఫ్ చెక్కు మంజూరు అయింది. మంగళవారం ఆ చెక్కును కాంగ్రెస్ ఆధ్వర్యంలో దుప్పటి గట్టు మాజీ సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ రాఘవరెడ్డి, అల్లిపూర్ మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి. అంద జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మరియు కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు కృషితో విశాఖ ఉక్కు పరిశ్రమకు ఆర్థిక భరోసా

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**

**నంద్యాల,జనవరి 21 (ప్రజాక్షేత్రం):**

ఉత్తరాంధ్రకే గాక యావత్ ఆంధ్ర రాష్ట్రానికి మణిహారం విశాఖ కర్మాగారమని,వేలాది మంది తెలుగు వారు కలిసి పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ అని,విశాఖ ఉక్కు పరిశ్రమను పునరుజ్జీవింప జేయడానికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటనలో తెలుపుతూ నాపై ఉన్న కేసుల నుంచి నాకు విముక్తి కల్పించండని, కావాలంటే మా రాష్ట్రాన్ని తాకట్టుపెడతానని గత సీఎంగా జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళేవారని, నేడు అందుకు భిన్నంగా సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ వెళ్ళి వస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు వెళ్ళి వచ్చిన ప్రతీసారి ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్తునే ఉందని, నేడు ఆర్థిక సంక్షోభంలో పూడుకుపోయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు రూ.11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ఇచ్చేందుకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినేట్ కమిటీ ఆమోద ముద్ర వేసిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయాలి, ఉక్కు ఆస్తులను అమ్ము కోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తే, విశాఖ ఉక్కును ఏ విధంగా పరిరక్షించాలని సీఎం చంద్రబాబు ఆహర్నిశలు శ్రమిస్తున్నారని ఆమె అన్నారు.ఏటా 7.3 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తికి సామర్థ్యమున్న విశాఖ స్టీల్ ప్లాంట్ గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అప్పుల్లో కూరుకుపోయిందని, కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉత్తరాంధ్ర అభివృద్ధితో పాటు



విశాఖ ఉక్కు పరిశ్రమపై ఉమ్మడి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ సంక్షోభం నుంచి గట్టెక్కాలంటే రూ.18 వేల కోట్లైన అవసరమని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు, ఎంపీ భరత్ తదితరులు విన్నవించిన కొద్ది రోజులకే ఎమర్జెన్సీ అడ్వాన్స్ ఫండ్ కింద జీఎస్టీ చెల్లింపులకు రూ.500 కోట్లు, ముడి సరుకు సంబంధించి బ్యాంకు అప్పుల చెల్లింపులకు రూ.1,150 కోట్లు చొప్పున మొత్తం రూ.1,650 కోట్లను రెండు విడతల్లో కేంద్రం ఆర్థిక సాయం అందించిందని, నేడు స్టీల్ ప్లాంట్ ను సంక్షోభం నుంచి ఆదుకునేందుకు చంద్రబాబు కృషికి ఫలితంగా రూ.11,440 కోట్లు సాయాన్ని కేంద్ర ప్రకటించడం అభినందనీయమని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.1994లో నష్టాల పేరుతో బీఐఎస్ఆర్ ప్రమాదం ఏర్పడితే.. దాన్ని అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడి పునర్వ్యవస్థీకరణ జరపకుండా.. ప్లాంట్లను అమ్మడానికి ప్రయత్నిం చిందని . అందుకు ఎర్రన్నాయుడు నేతృత్వంలో టీడీపీ ఎంపీలు పోరాటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తగ్గిందన్నారు. 1998లో నాటి ప్రధాని అటల్ బిహారి వాజిపేయ్ తో మాట్లాడి రూ.1,650 కోట్లు తీసుకువచ్చి విశాఖ ఉక్కును పరిరక్షించారని,

కేంద్ర ప్రభుత్వమిచ్చిన రుణాన్ని ఈక్వి టీగా మార్చాలని, రుణంపై వడ్డీని మాఫీ చేసి బీఐఎఫ్ ఆర్కు వెళ్ళ కుండా తప్పించాలని టీడీపీ ఎంపీలు కోరడంతో నాటి ఉక్కు శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ రూ.1,333 కోట్ల రుణాన్ని ఈక్విటీగా మార్చ డంతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ సమగ్రాభివృద్ధి కోసం కన్స ల్టెంట్ను కూడా ఏర్పాటు చేశారని, ఉక్కు కర్మాగారానికి రికార్డు స్థాయి లో లాభా లు వచ్చేలా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయడం జరిగింద ని, 2002లో అప్పటి కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొనడం జరిగింద ని ఆమె వివరించారు. అప్పుడు నష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది... నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో నుంచి స్టీల్ ప్లాంట్ను గట్టెక్కించింది సీఎం చంద్రబాబే నని, తప్పుడు కూతలతో వైసీపీ ఎంత దుష్ప్రచారం చేసినా వారి మాటలను వినే పరిస్థితుల్లో ప్రజలు లేరని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## వివేకానంద స్ఫూర్తిగాసమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

**- సిపి డాక్టర్ శంఖబ్రత భాగ్చి**

**విశాఖపట్నం,జనవరి 21(ప్రజాక్షేత్రం):**

సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. మంగళవారం స్వామి వివేకానంద జయంతోత్సవాలలో భాగంగా వన్ టౌన్‌లో గల వివేకానంద సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు,ఫ్లా%శీ%క్ లు అలాగే సంస్థ మహిళా సభ్యులకు దేవుని చిత్ర పటాలను అందజేశారు.అలాగే అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ నిస్వార్థంగా చేసే సేవలే గుర్తింపు ఇస్తాయని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు చేదోడు, వాదోడుగా నిస్వార్థ సేవలు అందించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. విశాఖను నేర రహిత నగరంగా తీర్చిదిద్దడానికి పోలీస్ సిబ్బంది తో కలిసి పని చేస్తున్నానని చెప్పారు.ఈ కార్యక్రమానికి ప్రజలు మమేకం కావాలని అన్నారు.ఎక్కడ నేరాలు జరిగిన, అవినీతి అక్రమాలు జరిగిన ప్రజలు తన ఫోన్ నెంబర్ కు నేరుగా పిర్యాదు చేయవచ్చని అన్నారు.లీడర్ దినపత్రిక ఎడిటర్ వి.వి.రమణ మూర్తి మాట్లాడుతూ వివేకానంద స్వచ్ఛంద సంస్థ నిస్వార్థంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు.ఈ సంస్థ



నిర్వహిస్తున్న ప్రతీ కార్యక్రమంలో తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందని తెలిపారు.స్వామి వివేకానంద ఆశయాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లి ప్రచారం చేస్తున్న ఈ సంస్థకు అభినందనలు తెలిపారు.ఆకలితో ఉన్న పేదలకు ఎంతో రుచికరమైన నాణ్యతతో కూడిన పద మూడు రకాల భోననాలు అందిస్తూ వారి ఆకలిని తీరుస్తూ సమాజ నిస్వార్థ సేవలు అందజేస్తున్నారని వెల్లడించారు.వైకాపాయువ నాయకులు ద్రోణం రాజు శ్రీ వత్సవ మాట్లాడుతూ నిరంతరం ఎటువంటి విసుగు విరామం లేకుండా సామాజిక సేవలతో పాటు పేదలకు ,రోగులకు, అన్నార్తులకు సంవత్సరాలు తరబడి డొక్కా సీతమ్మ పేరున అన్నదానం నిర్వహించడం అందరికి స్ఫూర్తిని ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వొకేట్ పోతురాజు, వన్ టౌన్ సిఐ జి.దేవుడు బాబు,పశుపతి,స్వామి,సంస్థ అధ్యక్షులు ఎస్.అప్పారావు,మహిళ సభ్యులు ఉమాదేవి, కనకమహాలక్ష్మి, సుజాత,రత్న, రాణి,ధనలక్ష్మి ,ట్యూషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్

**- యలాల్ మండల్ అన్నసాగర్‌లో ఈనెల 25న**

**- పాస్టర్ ప్రవీణ్ కుమార్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధిజనవరి 21( ప్రజాక్షేత్రం):**

ఓపెన్ టు ఆల్ వాలీబాల్ టోర్నమెంట్ యాలాల మండలం అన్న సాగర్ గ్రామంలో ఈనెల 25తేదీన నిర్వహించబడును. ఈ టోర్నమెంట్ లో పాల్గొనే వారు తేదీ 24 వరకు తమ టీమ్స్‌ని 300 ఎంట్రీ ఫీస్ తో నమోదు చేసుకోగలరు. ఈ టోర్నీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 5000, రెండవ బహుమతి 3000, మూడవ బహుమతి 1000 రూపాయలు ప్రైజ్ మనీ తో పాటు ఫీల్డ్ కూడా ఇవ్వబడును. టీములు సంప్రదించవలసిన



నెంబర్ ॥8347598340॥మధ్యాహ్న భోజనం కలదు మ్యాచ్ జరిగే సమయంలో ఎంపీఆర్ నిర్ణయమే తుదినిర్ణయం అవుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ పాల్గొనడం జరుగుతుంది.

## భీంగల్ మండల ప్రజలు ప్రజా పాలన గ్రామసభను సద్వినియోగం చేసుకోండి




**భీంగల్,జనవరి: 21(ప్రజాక్షేత్రం):**

భీంగల్ మండలంలో ప్రజాపాలన గ్రామ సభ లు పల్లికొండ, లింగా పూర్, గోనుగొప్పుల, చెంగల్,సంతోష్ నగర్ తండా,పెద్దమ్మ కాడి తాండ, దేవక్కపేట్, తాళ్ళపల్లి తండాలలో గ్రామసభలు జరిగాయి.ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమంలో ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు చేకూరేలా చూస్తామని అన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్ల జాబితా,రేషన్ కార్డుల జాబితా గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదవడం జరిగిందని,అట్టి జాబితాకు ఆమోదం పొందనైనది అని ఇంకా ఎవరికి అయిన పైన తెలిపిన స్కీంలలో జాబితాలో పేరు రాని వారికి ప్రత్యేక కౌంటర్ ద్వారా దరఖాస్తులు కూడా స్వీకరించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులు,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి విరాళం అందజేసిన శివరాత్రి కవిత విద్యాసాగర్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 21(ప్రజా క్షేత్రం):**

నారాయణపురం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయానికి గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ రూ.30116 విరాళంను కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పందుల వెంకటేష్, పందుల నరసింహ,కొండ శీను, కొండ లింగస్వామి,బొంగు వెంకటేష్,పందుల నరేష్,పందుల జంగయ్య, రాజు,నరసింహ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జినుకుల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో మిర్జాగూడ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**- నిందితుడికి జీవిత ఖైదు విధించిన రంగారెడ్డి జిల్లా పిడిజే కోర్ట్ న్యాయమూర్తి శశిధర్ రెడ్డి**

**శంకర్ పల్లి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మండలం మిర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇందిరారెడ్డి నగర్ కాలనీ ఫేజ్-2 లో జరిగిన హత్య కేసులో నిందితుడు జల్పెట్ మాణిక్యానికి జీవిత ఖైదు మరియు రూ. 500 జరిమానా విధించారు. ఈ తీర్పు రంగారెడ్డి జిల్లా పిడిజె కోర్టు న్యాయమూర్తి ఎస్. శశిధర్ రెడ్డి ఇచ్చారు. 2024 మే 5-6 నాడి అర్థరాత్రి 12:30 గంటలకు జల్పెట్ మాణిక్యం (48) తన భార్య జల్పెట్ యాదమ్మ (45) పై అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు అనుమానించి ఆమెను నిద్రిస్తున్న సమయంలో రాయితో తలపై కొట్టి హత్య చేశాడు. ఈ ఘటన తర్వాత మోకిలా పోలీస్ స్టేషన్‌లో హత్య కేసు నమోదు కాగా, ఇన్స్పెక్టర్ బి. వీరబాబు నిందితుని 06.05.2024 నాడు అరెస్టు చేశారు.ఈ కేసులో ప్రభుత్వ అభియోజకులు శోభారాణి, వి. వెంకటేశ్వర్లు, మరియు సిడిఓ కె. సర్దార్ నాయిక్ కీలక పాత్ర పోషించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజలకు భద్రతా,భరోసా..

- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.
- నిరుపేదలందరికీ సంక్షేమ పథకాల అందించే భరోసా నాది.
- ఈనెల 26వ తేదీ నుండి నాలుగు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం.
- రాక్షస పాలన అంతం చేసి ప్రజా పాలన తీసుకొచ్చాం.
- రేషన్ కార్డులు పార్టీలకతీతంగా ఎంపిక చేశాం.
- ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించిన ప్రజలందరికీ రుణపడి ఉంటా.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి.



**పెద్దేముల్ జనవరి 21(ప్రజాక్షేత్రం):**

కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజలకు భద్రత, భరోసా, విశ్వాసం అని తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన భాగంగా గ్రామ ప్రజలతో కలిసి గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న, ఆరు గ్యారంటీ లు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 22 వేల కోట్లు రుణమాఫీ చేశాము. ఇంకా ఎవరికైనా రుణమాఫీ కానీ రైతుల ఎవరైతే ఉంటారో వారికి కూడా రుణమాఫీ చేస్తామని భరోసాని కాగా ప్రతి పేదవారికి రేషన్ కార్డులు పార్టీలకు అతీతంగా ఎంపిక చేశామని ఆయన వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా పథకాన్ని వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతు 12వేలు అందిస్తాం అని అభిమానించారు. సంక్షేమ పథకాలు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, పేదలందరికీ సంక్షేమ పథకాలు ఇచ్చే బాధ్యత నాది. ఎవరికైనా సంక్షేమ పథకాలు అందాన్ని వారు ఉంటే గ్రామ సభలో దరఖాస్తులు ఇవ్వండి. వచ్చిన దరఖాస్తులను అధికారులు పరిశీలిస్తారు అనీ పునరుద్ఘాటించారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మొద్దని, ప్రజలకు సూచించారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ చివరి లబ్ధిదారుని వరకు సంక్షేమ పథకాలు అందజేస్తామని భరోసానిచ్చారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలి రైతుకు సంవత్సరానికి 12000 అందజేస్తామని ఆయన అన్నారు. దళారుల మాటలు నమ్మొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పనిచేసే ప్రభుత్వమని వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రన్ని దివాలా తీసేలా చేసిందని దుయ్యబట్టారు. పది సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని ఎగ్గొట్టిందని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన మాట ప్రకారం ఎంత కష్టమైనా ఎంత నష్టమైనా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా నెరవేరుస్తామని దీమ వ్యక్తం చేశారు. రానున్న నాలుగు ఏళ్లలో తాండూర్ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ అంటే మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని స్పష్టీకరించారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క పేదవాడికి కూడా ఒక రేషన్ కార్డు ఇచ్చిన మానాన పోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలోనే రాష్ట్రంలోని పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత మాది అని పేర్కొన్నారు. ఈ మేరకు బిఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచారాలను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. గత ప్రభుత్వం కోటిపల్లి ప్రాజెక్టులో తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదు, కానీ ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలోపే సుమారు 120 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసి ప్రాజెక్టు కింద ఉన్న సాగుభూమి రైతులందరికీ నీరు అందించే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి. సత్యనారాయణ, తహసిల్దార్ వెంకటేశ్ ప్రసాద్, ఎంపీడీవో జర్నప్ప, వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం,టిపిసిసి రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ రియాజ్, కోట్ పల్లి ఏఎంసీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ ఎస్. నారాయణ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ పశుగాన అభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, తట్టేపల్లి ఏఎంసి డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, మండల అధ్యక్షుడు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు డివై నరసింహులు, మాజీ మండల అధ్యక్షుడు డివై చిన్న నరసింహులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుజ్జమ్మ, మాజీ ఎంపిటిసి విద్యాసాగర్, మాజీ ఎంపిటిసి శంకర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గోపాలకృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ ఫయాజ్, డబ్బుల మానెమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షబ్బీర్, ముజీబ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యం

- వ్యవసాయాభివృద్ధి కోసమే సేంద్రియ ఎరువులు
- షణ్ముఖ ఆగ్రోటెక్ రైతు సదస్సులను సద్వినియోగం చేసుకోండి.



**సిరివెళ్ల,జనవరి 21 (ప్రజాక్షేత్రం):**

అధిక పంటల దిగుబడి పెంచేందుకు సేంద్రియ ఎరువులను వాడాలని షణ్ముఖ అగ్రిటెక్ సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ ఎం.నాగరాజు,మార్కెటింగ్ ఇంచార్జి బిల్లా నవీన్ అన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమి సారవంతంగా తయారవ్వటమే కాక పంటలఅధిక దిగుబడి పేరిగి రైతన్నలు అధిక లాభాలు పొందవచ్చు అన్నారు. ఈ సందర్భంగా మంగళవరం నెల్లూరుజిల్లా ఒజ్జిలి మండలం మన్వాలి గ్రామంలో రైతు సోదరులకు షణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ఆధ్వర్యంలోసేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూషణ్ముఖ అగ్రిటెక్ లిమిటెడ్ సంస్థరైతుసోదరులకుగత 14సంవత్సరాలుగానాణ్యమైన ఉత్పత్తులనుఅందిస్తూ అధిక దిగుబడులు సాదించేలా కృషి చేస్తున్నారని తెలిపారు. మాయొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్, కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్,టెర్మినేటర్ 11,తేజస్వ్లస్,తేజల్ ,మోక్ష ,గార్డియను, సూష్మ పోషకాలైన భాగ్య ,భాగ్యమ్యాక్స్, సేంద్రీయ ఎరువులైన కీ అంతగాకుండా జీవ సస్యరక్షకాలైన అలాగే ఏకలవ్య వాడి అధిక దిగుబడులుసాధించవచ్చునని రైతులకు తెలియచేసారు. రైతన్నలు రసాయనిక ఎరువులు వాడటం పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలన్నారు. రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూమిలో సారం తగ్గడంతో పాటు రైతులు ఎక్కువ పెట్టుబడి పెట్టాల్సి వస్తుందన్నారు. ఈ విషయం భూసార పరీక్షల్లో వెల్లడైందన్నారు కావున సేంద్రియ ఎరువులు వాడటం వల్ల రైతులకు తక్కువ పెట్టుబడి తో భూమిసారవంతంగాతయారవ్వడమే కాక పంట దిగుబడి అధికంగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారన్నారు. మంగళవరం మన్వాలి గ్రామం ఓజిలి మండలం వ్యవసాయ పంట పొలాల్లో పర్యటించి రైతులకు వరి, కురగాయల పంటల పై వచ్చే చీడపీడల గురించివివరించడం జరిగిందన్నారు. కంపెనీ ఉత్పత్తులను గురించిరైతులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఏరియా సేల్స్ మేనేజర్ ఎం.నాగరాజు సేల్స్ ఆఫీసర్ కె.రమేష్ , సీనియర్లు డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బీ బిల్లా నవీన్ , ఫీల్డ్ స్టాఫ్ మునియ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండలాన్ని సబ్ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలి

- తై బజార్ ను తిరిగి చౌరస్తాలో కొనసాగించాలి.
- వ్యాపారం పరంగా తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాం.. పెద్దేముల్ గ్రామ వ్యాపారస్తుల వెల్లడి



**పెద్దేముల్ జనవరి 21( ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండలాన్ని సబ్ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, పెద్దేముల్ గ్రామంలోని పలువురు వ్యాపారస్తులు మంగళవారం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో పెద్దేముల్ మండలంలోని కోటిపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేశారు. ప్రస్తుతం తట్టేపల్లి గ్రామాన్ని మండలం గా ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. దీంతో పెద్దేముల్ గ్రామం అన్ని రకాలుగా వెనుకబడి పోతుందని ఎమ్మెల్యేకు తెలియజేశారు. ప్రస్తుతం పెద్దేముల్ మండల కేంద్రంలో ఉన్న ఎఫ్ఎస్ సి ఎస్ నుంచి మాంబాపూర్ గ్రామాన్ని విడదీసి, పిఎసిఎస్ గా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో పెద్దెముల్ మండలానికి తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి పెద్దేముల్ మండలానికి అన్యాయం చేయకుండా, దీనిని సబ్ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వ్యవసాయ శాఖకు సంబంధించిన ఏడిఏ, విద్యుత్ శాఖకు సంబంధించిన ఏడి, తదితర శాఖలను అన్నింటినీ కలిపి పెద్దేముల్ మండలాన్ని సబ్ డివిజన్ గా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ను కోరారు. అదేవిధంగా గతంలో అంగడి బజారు ప్రధాన చౌరస్తాలో కొనసాగించేవారు. కాలక్రమేణా మార్కెట్ను వేరే స్థలానికి తరలించడంతో, కూరగాయలు విక్రయించే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. కాబట్టి అంగడి బజార్ ను తిరిగి ప్రధాన చౌరస్తాలో కొనసాగించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ నేపథ్యంలో పెద్దముల్ మండలన్ని సబ్ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయడం కొరకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ నాయకులు టిపిసిసి మైనార్టీ కన్వీనర్ రియాజ్, ప్రవీణ్ కుమార్, డివై నర్సింలు, వ్యాపారాస్తులు.. కోటి, కుమ్మరి వెంకటయ్య, రహీం, అఖిల్, మారేపల్లి శ్రీనివాస్, చికెన్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు అందించాలి



**నిజామాబాద్ జనవరి:21(ప్రజాక్షేత్రం):**

ఆలూర్ మండల కేంద్రంలో మంగళవారం ప్రజాపాలన గ్రామసభ ను గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలూర్ మండల తహసిల్దార్ ఎం రమేష్ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు చేకూరేలా చూస్తామని అన్నారు. రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల జాబితా,రేషన్ కార్డుల జాబితా గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదవడం జరిగిందని అట్టి జాబితాకు ఆమోదం పొందనైనది అని ఇంకా ఎవరికి అయిన పైన తెలిపిన స్కీంలలో జాబితాలో పేరు రాని వారికి ప్రత్యేక కౌంటర్ ద్వారా దరఖాస్తులు కూడా స్వీకరించడం జరిగింది అని తెలిపారు. ఈ సభకు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. అధికారులని అడిగి తెలుసుకొని అర్హులైన వారి పేర్లు జాబితాలో లేనిచో దరఖాస్తులు తీసుకొని జాబితాలో చేర్చుకోవాలని అధికారులకు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు నిరుపేదలకే ఈ పథకాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే చాలా చోట్ల అణహురులకు లిస్టులో పేర్లు వస్తున్నాయి దీనితో ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికీ ఎన్నిసార్లు దరఖాస్తు పెట్టిన వస్తలేవని మళ్లీ ఉన్న వారికే వచ్చాయంటూ మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వీరిపై దృష్టి సారించి అణహురులను వెరీ పారేసి అర్హులకు మాత్రమే పథకాలు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రాంబాబు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కళ్ళెం మల్లారెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,బిజెపి నాయకులు గ్రామ ప్రజలు గ్రామ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2025

- హెల్మెట్ ధరించండి. ప్రాణాలను కాపాడుకోండి



**భద్రాచలం,జనవరి 21(ప్రజాక్షేత్రం):**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ ఆవశ్యకతను ప్రజలకు అందించేందుకు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీ సంగం వెంకట పుల్లయ్య వినూత్న ప్రచారాన్ని ప్రారంభించారు. మంగళవారం నాడు కూనవరం రోడ్డులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన డ్రైవర్లకు హెల్మెట్ ఆవశ్యకతను వినూత్నంగా వివరించారు. బాధ్యత గల పౌరులుగా, తప్పకుండా హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలనే సందేశాన్ని స్పష్టం చేస్తూ, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేస్తున్న వారికి నమస్కారం చేయడం ద్వారా అవగాహన కల్పించడం చాలా మందిని ఆలోచింపజేసింది. “నన్ను ధరించు - నిన్ను రక్షిస్తా” అనే సందేశంతో, హెల్మెట్ ధరించడమంటే ప్రాణాల పట్ల బాధ్యతగల మనుగడ అని ప్రజలకు వివరించారు. హెల్మెట్ రిక్వెస్ట్ చేస్తోంది: “నన్ను ధరించి నీ ప్రయాణం సాగించు. నీ ప్రాణాలను కాపాడుతా” అంటూ ప్రజల దృష్టిని ఆకర్షించారు. రవాణాశాఖ, యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంనకు వచ్చే దరఖాస్తు దారులు, డ్రైవర్లకు ఉదాహరణలతో అవగాహన కల్పిస్తున్నట్లు వెంకట పుల్లయ్య మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ తెలిపారు. ప్రతి రోజూ జరిగే రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, హెల్మెట్ ధరించడంలో నిర్లక్ష్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాట్య మయూరి ధన్యశ్రీ

- శ్రీశైలం దేవస్థానంలో కూచిపూడి ప్రదర్శన
- నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్న చిన్నారి



**తాండూరు, జనవరి 21(ప్రజాక్షేత్రం)**

ఒకటో తరగతి చదువుతున్న చిన్నారి నాట్య మయూరీలా మెరిసింది. శ్రీశైల దేవస్థానంలో అతిచిన్న వయస్సుల్లోనే కూచిపూడీ నాట్యంలో అద్భుత ప్రదర్శనతో అందరి హృదయాలను ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే%ౌ% వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో నివసిస్తున్న సరితగోపాల్ దంపతుల కూతురు ధన్విశ్రీ స్థానిక శ్రీ నేతాజీ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతోంది. అతిచిన్న వయస్సులోనే నాట్యంపై మక్కువ పెంచుకుంది. ఇందుకు తల్లిదండ్రులు సైతం చిన్నారిని ప్రోత్సహించారు. ఆదివారం శ్రీ శ్రీశైల దేవస్థానంలో నిర్వహింపబడిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారి ధన్యశ్రీ పాల్గొంచుకుంది. దేవస్థానం ధర్మపథం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేదికపై చిన్నారి కూచిపూడీ నాట్యంతో అత్యుత్తమమైన ప్రదర్శన అబ్బుర పరిచింది. చిన్నారి నాట్యానికి అందరు సమ్మోహనం చెంది ప్రశంసల జల్లు కురిపించారు. ఒకటవ తరగతిలోనే ఇంతటి ప్రతిభను కనబరచడంతో వారి కుటుంబంతో పాటు డాన్స్ టీచర్ మంజుల, సన్నిహితులు సంధ్య, శివకుమార్ దంపతులు, పలువురు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ చిన్నారిని అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ఇంటింటికి సంక్షేమ పథకాలు..!

- మున్సిపల్ చైర్ పర్సన్, మార్కెట్ కమిటి చైర్మన్
- కౌన్సిలర్ల సమక్షంలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ



**తాండూరు, జనవరి 21(ప్రజాక్షేత్రం)**

కాంగ్రెస్ పార్టీతోనే ఇంటింటికి సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని తాండూరు పార్టీ నాయకులు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా పథకాల కోసం అర్హులను గుర్తించేందుకు ఏర్పాటు చేసిన వార్డు సభలు పట్టణంలో అట్టహాసంగా ప్రారంభయ్యాయి. మంగళవారం తాండూరు పట్టణంలోని 1వ వార్డు నుంచి 8వ వార్డుతో పాటు 24, 25వ వార్డులలో వార్డు సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ పథకాలకు ప్రాధాన్యమిస్తోందన్నారు. గత పదేండ్లుగా ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల జారీని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు. అంతేకాకుండా పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని, ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించేందుకు వార్డు సభలు నిర్వహిస్తుందన్నారు. పథకాలకు దరఖాస్తు చేసుకోలేని వారితో పాటు అమలు కాక ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు కూడా వార్డు సభలలో దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు.

### దరఖాస్తుల వెల్లువ..

మరోవైపు మొదటి రోజు మంగళవారం నిర్వహించిన వార్డు సభలలో దరఖాస్తుల సందడి నెలకొంది. ఆయా వార్డుల కౌన్సిలర్ల సమక్షంలో లబ్ధిదారులు కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర పథకాలకు దరఖాస్తులను సమర్పించుకున్నారు. దరఖాస్తుల దారులతో వార్డు సభలు సందడిగా మారాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లప్ప, సాహు శ్రీలత, ప్రభాకర్ గౌడ్, భీంసింగ్, బోయరవి, వెంకన్న గౌడ్, బాల్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి. వార్డు ఆఫీసర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తు పాఠశాల తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది

- సామాజిక సేవకులు లింబ్యా నాయక్



**సరూర్ నగర్ జనవరి 21 (ప్రజాక్షేత్రం)**

ప్రాథమిక పాఠశాల పోతురాజు గడ్డ తాండ, ఫరూక్ నగర్ మండల్ రంగారెడ్డి జిల్లా లో శంకర్ పల్లి మండలం మొకిలా తండా కు చెందిన లింబ్యా నాయక్ విద్యార్థులకు స్పోర్ట్ డ్రెస్, షూస్, ఐడెంటిటీ కార్డు, టై, బెల్ట్, స్టేషనరీ, బ్యాగ్స్, సౌండ్ సిస్టం సుమారు 1లక్ష విలువ చేసే వస్తువు లు డొనేట్ చేయడం జరిగింది. లింబ్యా నాయక్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పాఠశాల తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని విద్యార్థులు మంచిగా చదువు కొని భవిష్యత్తులో గొప్ప వారు కావాలని తెలిపారు. ఎప్పుడయినా ఎక్కడయినా విద్యార్థులకు తన వంతు సహాయం చేస్తానని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు సుదర్శన్, రాములు, గ్రామ పెద్దలు బాలు నాయక్, ఇమ్లా నాయక్, మరియు విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొని సంతోషంతో లింబ్యా నాయక్ కి పాఠశాల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియ చేయడం జరిగింది.

# పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు

- రెండు నెలలుగా స్పందించని విద్యుత్తు అధికారులు.
- పొలం పనులు చేయాలంటే రైతులు ఆందోళన చెందుతున్నారు.
- పంట పొలాల్లో చేతికి అందేస్థాయిలో విద్యుత్ తీగలు
- ఏ మాత్రం ఏ మారపాటు వహించిన తీవ్ర ప్రాణనష్టం జరిగే ప్రమాదం పొంచి ఉంది.
- రైతుల పట్ల ఇంత నిర్లక్ష్యం తగదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
- ఏఈ దృష్టికి తీసుకెళ్లిన స్పందించిన వైనం.

**పెద్దేముల్ జనవరి 21(ప్రజాక్షేత్రం):**

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యం, రైతులు, రైతు కూలీలకు ప్రాణాంతకంగా మారింది. కరెంట్ తీగలు పొలాల్లో వేలాడుతుండడంతో పొలం పనులు చేయాలంటేనే రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో నీటి చెమ్మ కారణంగా ప్రమాదాలు చోటు చేసుకోకుండా, అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. వివరాలు పెద్దేముల్ మండల కేంద్రంలోని కందనెల్లి లైన్ కింద ఉన్న నక్క లాలప్ప అనే దళిత సామాజిక వర్గానికి చెందిన రైతు పొలంలో.. విద్యుత్



తీగలు చేతికందే విధంగా వేలాడుతున్నాయి. ఏమరపాటు వాయించిన తీవ్ర ప్రాణ నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉంది. రైతు పొలం పనులు చేసుకోవాలన్న, తలకు తగిలే ప్రమాదం పొంచి ఉంది. అనుకోకుండా చేతులు పైకి ఎత్తితే చేతికి అందిస్తాయిలో వేలాడుతున్నాయి. పొలంలో గుంటక, నాగలి, ట్రాక్టర్ నడపాలంటే బిక్కుబిక్కుమంటున్నారు. అవి ఎక్కడ తగిలి ప్రమాదం సంభవిస్తుందోనని రైతులు భయాందోళన చెందుతున్నారు. కూలీల సైతం పంట పొలంలోకి వచ్చేందుకు నిరాకరిస్తున్నారని వాపోయారు.

### రెండు నెలల నుండి స్పందించని విద్యుత్ అధికారులు... నక్క శ్రీనివాస్.

తమ పొలంలో విద్యుత్ తీగలు పూర్తిగా తలకు తాకే ఎత్తులో ఉన్నాయి. విద్యుత్ తీగలను పైకి కట్టండి అని రెండు నెలల నుండి సబ్స్టేషన్ చుట్టూ పలుమార్లు తిరిగి విద్యుత్ అధికారులకు చెప్పాము. అనేక సార్లు వినతి పత్రం కూడా అందజేశాము. అయినా కూడా రేపు చేస్తాం, తర్వాత చేస్తామని కాలాన్ని వెలదీస్తున్నారు. ఏమరపాటు వాయించిన తమ ప్రాణాలకే ప్రమాదం పొంచి ఉంది. ఏదైనా జరిగితే అది విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కిందకే వస్తుంది. ఇప్పటికైనా విద్యుత్ తీగలను పైకి కట్టి తమ ప్రాణాలను కాపాడాలంటూ రైతు శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశాడు. జిల్లా యంత్రాంగం వెంటనే చొరవ చూపి స్థానిక విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీచేయాలని రైతులు కోరుతున్నారు.

# ఘనంగా రోడ్డు భద్రత మహోత్సవాలు

- వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలి.
- రోడ్డుకు వ్యతిరేక దిశలో ప్రయాణించవద్దు.
- త్రిబుల్ రైడింగ్ చేయొద్దు.. మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వీరేంద్రనాయక్ వెల్లడి.

**పెద్దేముల్ జనవరి 21(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లి గేటు సమీపంలోని ఆర్టీవో స్థలంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వీరేంద్ర నాయక్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. అందులో ముఖ్యమైన జాగ్రత్తలు డ్రైవింగ్ నిబంధనలు పాటించడం, ట్రాఫిక్ రూల్స్‌ను ఖచ్చితంగా అనుసరించాలని వారు సూచించారు. సిగ్నల్స్, ట్రాఫిక్ లైట్లు, రోడ్ సైన్‌బోర్డ్స్‌ను గౌరవించాలని వాన దారులకు ఆదేశించారు. తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి, అతివేగంగా వానాలను నడపొద్దు, వేగాన్ని నియంత్రించికోవాలని సూచించారు. రోడ్డు పరిస్థితులకు అనుగుణంగా వాహనాలను నడపాలి, అధిక వేగంతో ప్రయాణించకుండా, అవసరమైన వేగ పరిమితులను పాటించాలి హెచ్చరించారు. ప్రధానంగా మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు, మద్యం సేవించిన తర్వాత వాహనం నడపడం



ప్రమాదకరం. ఇది నేరంగా కూడా పరిగణించబడుతుంది అని స్పష్టం చేశారు.

### పాటించవలసిన నియమాలు.

1. రోడ్డుపై మిగిలిన వాహనదారులను గౌరవించడం. 2. ఓవర్‌టేకింగ్ చేసే సమయంలో జాగ్రత్త వహించడం. 3. ఆలోచించి, ఓర్పుతో వాహనం నడిపించడం. 4. సురక్షితమైన రోడ్డు వాతావరణాన్ని కల్పించడం: 5. రోడ్లను క్రమం తప్పకుండా మరమ్మతులు చేయించుకోవడం. 6. ప్రమాదకరమైన మలుపులు, ట్రాఫిక్ భద్రత కోసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం. 7. హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం: 8. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. 9. కార్ డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ ధరించాలి. 10. మొబైల్ ఫోన్ వాడకాన్ని నివారించడం. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ కానిస్టేబుల్స్ సీను , జాషువా, వాహన దారులు, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- శంకర్‌పల్లి మున్సిపల్ కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్



**శంకర్ పల్లి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని రెండవ వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి అశోక్ కుమార్, కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ వార్డులో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభకు కౌన్సిలర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాపాలన వార్డు సభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణజరిపి వారిని ఎంపిక చేస్తారని స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. గత బీఆర్ఎస్ సర్కార్ పదేళ్ల తమ పాలనలో ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాల ను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం. రూ. 500 లకే వంట గ్యాస్, రాజీవ్ ఆరోగ్యశ్రీరూ. 10 లక్షలకు పెంపు, ఇండ్లకు ఉచిత కరెంటు వంటి పథకాలను ఇప్పటికే అమలు చేశామన్నారు. ప్రస్తుతం కొత్తగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుంచి అందిస్తామని తెలిపారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. ఈ విషయంలో ఎలాంటి అవినీతికి, అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ చంద్రశేఖర్, శ్రీనివాస్, మహేందర్, హరీశ్వర్ రెడ్డి, జోష్ణ, వినోద్, సాయి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సిఆర్‌డిఏ భూముల్లో అక్రమంగా సాగు

**అమరావతి, జనవరి 21ప్రజాక్షేత్రం:**

రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరు గ్రామంలో సి ఆర్ డి ఎ భూముల్లో అక్రమంగా సాగు చేస్తున్న పంటలను అధికారులు దున్నివేశారు. సుమారు 40 ఎకరాలలో పంటలు సాగుచేస్తు న్నారని అధికారులు చెబుతున్నారు. రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన భూముల్లో పంటల సాగు చేపట్టవద్దని సి ఆర్ డి ఎ అధికారులు ఇటీవల రాజధాని గ్రామాల్లో మైక్ ప్రచారం నిర్వహించారు. అక్రమంగా పంటల చేసే వారిని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయినప్పటికీ శాఖ మూరులో కొంతమంది మినుము, కంది తదితర పంటలు సాగు చేస్తుండడంతో అధికారులు మంగళవారం పంటల తొలగింపు చర్యలు చేపట్టారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రోక్లైనర్ తో పంటలను తొలగించారు.

# అవినీతికి పాల్పడిన కొండకల్ పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

- గ్రామ సభలో అధికారులకు వింత అనుభవం

**శంకర్‌పల్లి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

శంకర్ పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామ సభలో మంగళవారం అధికారులకు వింత అనుభవం ఎదురైంది. ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ప్రత్యేక అధికారుల సమక్షంలో నిర్వహించిన గ్రామ సభలో భూ ఆక్రమణ పై ప్రజలు అధికారులను నిలదీశారు. కొండకల్ గ్రామంలో గత వందేళ్లుగా 360, 361, 362 నుంచి 400 సర్వే నంబర్ మధ్యలో ఉన్న భూములను సాగు చేసుకుంటున్నామని వాటిని ఆక్రమించుకుంటే అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు, గ్రామ



కార్యదర్శి ఎల్లయ్య కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి తమకు సాగు భూములు లేకుండా చేశారని గ్రామస్తులు ఆరోపించారు. సీలింగ్, అసైండ్ భూములు, చెరువులను సైతం ఆక్రమించుకుని తమ జీవనధారాన్ని నాశనం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భూముల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన సందర్భంలో ఉన్నతాధికారులకు, గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. తమకు ఇబ్బంది కలిగేలా భూములను ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించినా.. స్పందించని అధికారులు, గ్రామ కార్యదర్శి పై తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ సభలో గ్రామస్తులు పట్టుబట్టారు. గ్రామ కార్యదర్శి ఎల్లయ్య పై, రెవిన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సమిష్టిగా గ్రామ సభ జరగకుండా అడ్డుకున్నారు. కొద్దిసేపు గ్రామ సభలో గందరగోళం ఏర్పడింది. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్యాధికారికి ఘన సన్మానం



**వనపర్తి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

వనపర్తి జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు కు సరోజినీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి ఘన సన్మానం చేశారు. పెబ్బేరుకు చెందిన భరత్ కుమార్ రెడ్డి ఇటీవల వనపర్తి జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల రోడ్డులో నూతనంగా ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు సరోజినీ ఆసుపత్రికి వెళ్లి ఓపి, ఇన్ పేషెంట్ వార్డు, సర్జికల్ వార్డు, ఆపరేషన్ థియేటర్ గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వనపర్తిలో ఎముకలు, కీళ్లకు సంబంధించిన ఆసుపత్రిని నెలకొల్పి మొట్టమొదటిసారిగా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సేవలు అందిస్తుండడం అభినందనీయమని అన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ కింద పేద రోగులకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అనంతరం డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమంలో సామాజికవేత్త పోచా రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## గ్రామసభల పేరుతో స్థానిక ఎన్నికలకు తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వం

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు



**వనపర్తి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాల లబ్ధిదారుల ప్రకటన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లావ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సభలు కాంగ్రెస్ పార్టీ సమావేశాలను తలపించే విధంగా ఉన్నాయని ఎక్కడ కూడా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయలేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు తీవ్రంగా విమర్శించారు.వనపర్తి మండలంలోని చిట్యాల మేజర్ గ్రామపంచాయతీగా ఉందని 2743 ఓటర్లు 4000 పైచిలుకు జనాభా కలిగిన గ్రామంలో కేవలం 24 రేషన్ కార్డులను సివిల్ సప్లై,రెవెన్యూ విభాగం ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరిగిందని తొమ్మిదేళ్లుగా రేషన్ కార్డులకై వందలాది కుటుంబాలు నిరీక్షణ చేస్తున్నారని, రైతు కూలీలకు 15వేలు ఆత్మీయ భరోసానిస్తానన్న కాంగ్రెస్ షరతుల పేరుతో 747 ఉపాధి హామీ జాబ్ కార్డులు కలిగి ఉంటే కేవలం 44 మందిని అర్హులుగా గుర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రజాపాలన సందర్భంగా 862 మంది దరఖాస్తు చేసుకుంటే వాటిలో కేవలం 64 మంది తమకు నచ్చిన వారిని ఎంపిక చేశారని నాలుగు పథకాలకు పూర్తి జాబితా ఎందుకు విడుదల చేయలేదని ప్రజలు ప్రశ్నిస్తే మొదటి విడత రెండో విడత మూడో విడత అని సమాధానం దాటవేస్తున్నారని అన్నారు. గ్రామ సభలలో మహిళలు రైతులు మహాలక్ష్మి పథకంలో 2500 కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం వృద్ధులకు 4000 ఆసరా పెన్షన్ పై నిలదీస్తున్నారని ఏ గ్రామంలో కూడా 100% రుణమాఫీ కాలేదని ఆరు గ్యారెంటీ ల మాటున 421 అబద్ధపు హామీలకు ఎగిరెగిరి కాంగ్రెస్కు ఓట్లు వేసిన ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో వెంటపడి తరుముతారని కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదని జోస్యం చెప్పారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజాపాలన గ్రామసభల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి.





**వనపర్తి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. మంగళవారం ఖిల్లా గణపురం మండలంలోని ఉప్పరపల్లి, పెద్ద మందడి మండలంలోని చీకరు చెట్టు తండా, ముందరి తండా, చిన్న మందడి, దొడగుంటపల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ జనవరి 26 నుంచి అమలయ్యే రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు అర్హత గల లబ్ధిదారుల ఎంపిక నిమిత్తం చేపట్టిన గ్రామసభలలో అర్హత గల వారిని గుర్తించాలని ఇందిరమ్మ కమిటీల సభ్యులకు సూచించా రు. ఏడాది క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పైన పేర్కొన్న సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేయని వారు ఉంటే మరోసారి గ్రామ సభల్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, అశోక్ రెడ్డి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డుల జారీ

- క్షేత్రస్థాయి పరిశీలనకు ముసాయిదా
- గ్రామసభలో ప్రదర్శించిన తర్వాత ఆమోదం
- సభ్యుల మార్పులు, చేర్పులకు అవకాశం
- రేషన్ కార్డుల జారీ అనేది నిరంతరం ప్రక్రియ
- ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం
- పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు అమలు మియాపూర్ డివిజన్ పరిధిలోని వార్డ్ కార్యాలయం లో జరిగిన వార్డ్ సభ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , డీసీ మోహన్ రెడ్డి తో కలిసి పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని , ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలని, నిజమైన లబ్ధిదారులందరికి న్యాయం జరుగుతుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు శుభవార్త తేదీ 21/01/2025 మంగళవారం నుండి 24/01/2025 శుక్రవారం వరకు కొత్త రేషన్ కార్డులు దరఖాస్తులు సేకరణ కార్యక్రమం జరుగుతున్నదాని నియోజకవర్గం లోని అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవలని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు కోసం కొత్త రేషన్ కార్డుల జారీకి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న వినతులను పరిష్కరించేందుకు విధివిధానాలను ఖరారు చేసింది. కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు జారీ చేయాలని నిర్ణయించిందాని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ మదర్స్ డే సందర్భంగా సాయి భోజన్

- గర్భిణులకు బాలింతలకు డయాలసిస్ పేషెంట్లకు అన్నదానం
- బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్యక్రమం
- బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ




**బెల్లంపల్లి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

ఎన్నో అనుభవాలు చూసి పిల్లల కోసం ప్రాణాలు పణంగా పెట్టి కుటుంబ వ్యవస్థను పటిష్ఠం చేసి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచే అమ్మమ్మ నాన్నమ్మల స్మరణలో గ్రాండ్ మదర్స్ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు గుండారపు చక్రపాణి లలిత, వేణు వంక సుమన్ శ్రీవిద్య కోలా గోపాలం సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ -రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

**మూలాలను మరచిపోవద్దు**


మన ముందు తరం, ఆ ముందు తరాలను వృద్ధి చేసి భవిష్యత్తుకు నాంది పలికే గ్రాండ్ మదర్స్ ను మరచిపోవద్దని బాయిజమ్మ సాయి సేవ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. మన సృష్టికి అభివృద్ధికి మూలమైన వారిని సర్వదా ఆదరించాలని వారు చూపిన బాటలో నడవాలని ఆకాంక్షించారు.

**అన్నదానం చేద్దాం**

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్య వేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, జేరిపోతుల చంద్రకళ సేవకులు, కాడపాక మహేందర్, రమేష్, ఆరేపల్లి కుమార్, ఎస్ డి జిలాని పోతరాజుల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# స్నేహా కంపెనీ ప్రభుత్వ భూమిని ఆక్రమించిందని గత ఏడాది చెప్పి.. ఇప్పుడు లేదంటారా?

- ఎవరి ప్రయోజనాలు కాపాడేందుకు పెద్దమందడి రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారు.
- ఆక్రమణ లేకపోతే అప్పుడు ఎందుకు నోటీసులు ఇచ్చారు.
- మచ్చిక చేసుకునేందుకా...? మామూళ్లు దండుకునేందుకా?
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి జనవరి 21(ప్రజాక్షేత్రం):**

గతేడాది స్నేహా కంపెనీ ప్రభుత్వ భూమిని ఆక్రమించిందని చెప్పి.. ఇప్పుడు లేదంటారా అని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మండల రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అందుబాటులో లేకపోవటంతో గిర్దావరితో మాట్లాడిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎవరి ప్రయోజనాలు కాపాడేందుకు పెద్దమందడి రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారో అర్థం కావడం లేదని, ఆక్రమణ లేకపోతే అప్పుడు ఎందుకు నోటీసులు ఇచ్చారు.. మచ్చిక చేసుకునేందుకా? మామూళ్లు దండుకునేందుకా? అని ప్రశ్నించారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్నా.. మాలాంటి వారు అడ్డుకుంటున్నా చర్యలు తీసుకోవడానికి ఎందుకు జంకుతున్నారని, సర్వే నెంబర్ 22/1 హద్దులు కంపెనీ ప్రతినిధులు చెప్పినట్లు నిర్ణయించడం సిగ్గుచేటని, డబ్బులు పడేస్తే తప్పు ఒప్పవుతుందా? అని నిలదీశారు.రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ వ్యవహారంపై స్పందించాలని, కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇలాంటి దుర్మార్గాలకు చోటు ఉండదని నిరూపించాలని కోరారు. ఉన్నతాధికారుల సమక్షంలో 22 సర్వే నెంబరుపై పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించాలని, కంపెనీ ఆక్రమణ లేకపోతే గతేడాది ఎవరి ప్రయోజనాల కోసం రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారో తేల్చాలని డిమాండ్ చేశారు.కంపెనీ ఆక్రమించుకుందని తేలితే.. ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని భూమి లేని నిరుపేదలకు పంచాలని ప్రభుత్వాన్ని కోరారు. విషయం తేలేవరకు, కంపెనీ నిబంధనల ఉల్లంఘనకు అడ్డుకట్ట పడేవరకు బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నామని గతంలో అనేక అక్రమ కేసులు పెట్టారని, ఈరోజు కూడా స్నేహా కంపెనీ పెట్టిన కేసు కోసం కోర్టుకు హాజరయ్యానని, ఎన్ని కేసులు పెట్టినా.. ప్రజాపాలన ఫలాలు ప్రజలకు అందించేందుకు బెదిరేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షుడు అన్నెల రమేష్ సాగర్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, నాయకులు దేవర శివ, గౌతమ్ శంకర్, రామన్ గౌడ్, నాగరాజు యాదవ్, వసంత చారి తదితరులు పాల్గొన్నారు.

## డెహ్రాడూన్ పర్యటనలో పద్మారావుకు గుంటెపోటు

**హైదరాబాద్,జనవరి 21ప్రజాక్షేత్రం:**

డెహ్రాడూన్ పర్యటనలో ఉన్న బీఆర్ఎస్ సీనియర్ నేత, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గుండెపోటుకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే పద్మారావు గౌడ్కు వైద్యులు చికిత్స చేసి స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని.. ఎలాంటి ప్రాణప్రాయం లేదని డాక్టర్లు తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన హైద్రాబాద్కు రానున్నారు. తమ అభిమాన నేతకు గుండె పోటు వచ్చిందని తెలియడంతో పద్మారావు గౌడ్ అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు గురి అయ్యారు. పద్మారావు గౌడ్ ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని తెలపడంతో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

